


# ప్రజాజ్యోతి

నల్లగొండ-సూర్యాపేట యాదాద్రి భువనగిరి

బుధవారం | 17 | ఏప్రిల్ | 2024 పేజీలు: 7




## సీతారాముల కల్యాణోత్సవానికి హాజరుకానున్న మంత్రి కోమటిరెడ్డి

నల్లగొండ ఏప్రిల్ 16(ప్రజాజ్యోతి): నల్లగొండ పట్టణంలో రెండో భద్రాద్రిగా పేరొందిన రామగిరి శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో బుధవారం శ్రీరామనవమి సందర్భంగా జరిగే శ్రీ సీతారాముల కళ్యాణోత్సవానికి రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి హాజరు కానున్నారు. మంత్రితో పాటు మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి దంపతులు, పలువురు హాజరవుతారు. స్వామివారి కల్యాణోత్సవం అనంతరం మంత్రి తిరిగి హైదరాబాదుకు వెళ్తారు.

# రఘువీర్‌కు లక్ష మెజారిటీ గెలుపే లక్ష్యంగా ప్రతీ కార్యకర్త పనిచేయాలి

మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి

మిర్యాలగూడను ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు సహకరిస్తాం

మూడు ఫీట్ల జగదీష్... బడా బ్రోకర్ భాస్కర్ రావుల వల్ల అభివృద్ధి కుంటుపడింది

ఎంపి అభ్యర్థి రఘువీర్ రెడ్డి

ఎన్నికల సన్నాహక సమావేశంలో గర్జించిన మంత్రులు



మిర్యాలగూడ, ఏప్రిల్ 16, ( ప్రజా జ్యోతి ): రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో నల్లగొండ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి కి మిర్యాలగూడ నియోజకవర్గంలో లక్ష మెజారిటీ సాధించేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిలు అన్నారు. మంగళవారం మిర్యాలగూడ పట్టణంలో ఎన్ఎస్పి క్యాంప్ మైదానంలో స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బి ఎల్ అర్ )అధ్యక్షతన జరిగిన పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి ఎన్నికల సన్నాక కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత దశాబ్ద కాలంగా బి ఆర్ఎస్ నియంత పాలనలో ఉండి అనేక ఇబ్బందులు పడ్డామని, ప్రజా పాలన కోసం ప్రజలందరూ ఏకమై కాంగ్రెస్ పార్టీని ఇందిరమ్మ రాజ్యాన్ని ఎన్నుకున్నారన్నారు. అదే స్ఫూర్తితో రాబోయే ఎన్నికల్లో కుందుర్ రఘువీర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. దొంగ దీక్షలతో తెలంగాణ తీసుకువచ్చి మాయమాటలతో గద్దెనెక్కిన కేసీఆర్ రాష్ట్రాన్ని అన్ని రకాలుగా దోచుకున్నారని అన్నారు. వారి అవినీతి ఒక్కొక్కటిగా వెలుగులోకి ..మిగతా 2లో



నామినేషన్‌తో పాటు ఫామ్- 26 ద్వారా

## ఆఫిడవిట్ దాఖలు చేయాలి

నామినేషన్ అఫిడవిట్లో విద్యార్హతలు, కేసులు, క్రిమినల్ యాంటిసిడెన్స్ తప్పనిసరిగా పొందుపరచాలి

నామినేషన్‌కి ముందే ఎన్నికల ఖర్చు నిర్వహణ కోసం ఏదేని జాతీయ బ్యాంకులో బ్యాంకు ఖాతా తెరవాలని, నామినేషన్ వేసే ముందు బ్యాంకు ఖాతా వివరాలు సమర్పించాలి

కలెక్టర్, ఎన్నికల అధికారి దాసరి హరిచందన

నల్లగొండ ఏప్రిల్ 16(ప్రజాజ్యోతి): లోకసభ ఎన్నికలకు సంబంధించి ఈ నెల 18న నోటిఫికేషన్ జారీ చేయడంతో పాటు, ఆ రోజు నుండే నామినేషన్ల స్వీకరణ ఉంటుందని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి, నల్గొండ లోక సభ ఎన్నికల రిటర్నింగ్ అది .కారి దాసరి హరిచందన ..మిగతా 2లో



## పిల్లల అమ్మకానికి పాల్పడడం నేరం

ఇలాంటివి ప్రోత్సహించిన,ప్రలోభపెట్టిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవు.

సూర్యాపేట జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే.

2



## 1201 పోలింగ్ కేంద్రాల్లో వెబ్ క్యాస్టింగ్

అసెంబ్లీ సెగ్మెంట్లో సమావేశాలు నిర్వహణ.

పోస్టల్ బ్యాలెట్ పకడ్బందీగా చేపట్టాలి.

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.వెంకట్రావు.

సూర్యాపేట కలెక్టరేట్,ఏప్రిల్ 16(ప్రజాజ్యోతి):లోక్ సభా ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు నియమించిన కమిటీలు తమ బాధ్యతలను బాధ్యతాయుతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ ఎస్.వెంకట్రావు అన్నారు.ఎన్నికల నిర్వహణ సందర్భంగా నియమించిన అధికారులు వారి బాధ్యతలు చేపట్టవలసిన అంశాలపై ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా ఎస్.పి రాహుల్ హెగ్డే,అదనపు కలెక్టర్లు సి. హెచ్.ప్రియాంక,బి.ఎస్.లత లతో కలసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ..మిగతా 4లో

# జిల్లా సమస్యలు పరిష్కారం కావాలంటే సిపిఎం అభ్యర్థిని గెలిపించాలి



సమావేశంలో మాట్లాడుతున్న దూపాటి వెంకటేష్.

ఆలేరు, ఏప్రిల్ 16 (ప్రజాజ్యోతి): యాదాద్రి భువనగిరి జిల్లా పార్లమెంటు పరిధిలో సమస్యల పరిష్కారం కోసం సిపిఎం పార్టీ తరపున పోటీ చేస్తున్న ఎండీ జహంగీర్ కు ఓటు వేయాలని సిపిఎం మండల కార్యదర్శి ధూపాటి వెంకటేష్ పిలుపునిచ్చారు. మంగళవారం ఆలేరు పట్టణంలోని పార్టీ కార్యాలయం లో జరిగిన మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో మతాన్ని అడ్డుపెట్టుకొని రాజకీయాలు చేస్తూ, ప్రజలను మోసం చేస్తూ, ఐకమత్యంగా ఉన్న మన సమాజంలో కులాలు, మతాల పేరుతో అల్లర్లు సృష్టిస్తూ, రాజ్యాంగ హక్కులను కాలరాస్తూ ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటు పరం చేస్తూ, పెట్టుబడిదారీ వ్యవస్థకు కొమ్ముకాస్తున్న పార్టీలను ఓడించాలని పిలుపునిచ్చారు. భువనగిరి పార్లమెంటు పరిధిలో విద్య, వైద్యం, సాగు, త్రాగునీరు కోసం పోరాటాలు చేస్తూ కార్మిక, నిరుద్యోగ, ప్రజా సమస్యలపై అనేక పోరాటాలు చేస్తూ వాటి పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తున్న ఎండి జహంగీర్ ఉద్యమే ఊపిరిగా, విద్యార్థి ఉద్యమం నుండి యువజన సమస్యలపై జిల్లా వ్యాప్తంగా పాదయాత్ర నిర్వహించి పేద ప్రజలకు ఇండ్ల స్థలాలు మంజూరు కై ఎన్నో పోరాటాలు చేసి విజయం సాధించిన భువనగిరి పార్లమెంటు స్థానానికి సిపిఎం అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఎండి జహంగీర్ కు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు పిలుపునిచ్చారు. పార్లమెంటు స్థానానికి పోటీ చేస్తున్న పలు పార్టీలకు చెందిన నాయకులు ప్రజా సమస్యలపై ఎటువంటి అవగాహన లేదని మద్యం, డబ్బు బలంతో ఎన్నికలు గెలవాలని చూస్తున్నారని, నిజాం సైనికులను ఎదిరించిన దొడ్డి కొమరయ్య, చాకలి ఐలమ్మ, బి.యన్.రెడ్డి, మల్లు స్వరాజ్యం లాంటి త్యాగాలతో తెలంగాణ సాయుధ పోరాట విజయాలను స్మరిస్తూ మతతత్వ, పెట్టుబడిదారీ వ్యవస్థ అభివృద్ధి కోసం పని చేస్తున్న పార్టీలను ఓడించాలని, రాజ్యాంగ పరిరక్షణ కోసం కృషి చేసిన సిపిఎం అభ్యర్థిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు జూకంటి పౌలు, తిక్క గణేష్, బుగ్గ నవీన్, నల్ల మాస తులసయ్య, సంగి రాజు తదితరులు ఉన్నారు.




## బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లో పలువురి చేరిక

రాజాపేట, ఏప్రిల్ 16 (ప్రజా జ్యోతి): రాజపేట మండలం లోని పలువురు టిఆర్ఎస్ నాయకులు, ప్రతినిధులు మంగళవారం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. రాజపేట మండలం బేగంపేట మాజీ జెడ్పిటిసి, సింగల్ విండో డైరెక్టర్ జెల్ల బిక్షపతి గౌడ్, మాజీ సింగల్ డైరెక్టర్ జిట్ట మల్లారెడ్డి, ప్రస్తుత పాల సంఘం చైర్మన్ సత్తయ్య అనుచరులు, కుర్రారం గ్రామ మాజీ సర్పంచ్ భర్త పాండవుల లక్ష్మణ్ గౌడ్, తాజా మాజీ ఉపసర్పంచ్ నరసింహారెడ్డి, గౌడ సంఘం మండల ఉపాధ్యక్షుడు గోపాల్ గౌడ్, దూది వెంకటాపురం మరియు చల్లూరు కు చెందిన ప్రధాన కార్యదర్శి బత్తిని సత్యనారాయణ గౌడ్ తన సహచరవర్గంతో కాంగ్రెస్ పార్టీలో చేరగా కండువా కప్పి ఆహ్వానించిన బీర్లా ఐలయ్య వారికి కృతజ్ఞతలు చెప్పారు. రాజపేట మండల శాఖ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.

## కురుమ సంఘం మండల కమిటీని సన్మానించిన ప్రభుత్వ విప్ బీర్ల

రాజాపేట, ఏప్రిల్ 16 (ప్రజా జ్యోతి): కురుమలకు విద్యా ,ఉద్యోగ, రాజకీయ రంగాల్లో జనాభా దామాషా ప్రకారం సమానమైన వాటా దక్కాలనె లక్ష్యంతో గత రెండు మాసాలుగా గ్రామ స్థాయిలో పార్టీలకతీతంగా కురుమలందరిని సమీకరించి నూతన గ్రామ కమిటీలు ఏర్పాటు చేసి నూతన మండల కమిటీని ఎన్నుకున్న నేపథ్యంలో నూతన అధ్యక్షుడు వస్పరి సుధాకర్ మరియు కార్యవర్గాన్ని మంగళవారం ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కురుమల్లో చదువుకున్న యువతరం ముందుకు నడిచి భవిష్యత్ తరాలకు బాటలు వెయ్యాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ నేత జూకంటి ప్రవీణ్ కుమార్, సీనియర్ జర్నలిస్ట్ చీర మహిపాల్, గౌరవ అధ్యక్షులు పుప్పాల నర్సయ్య, కురుమ సంఘం నేతలు బింగి కరుణాకర్ ,కోరె వీరయ్య, బీదన నరేందర్, మాయకోటి రాజు, చెట్కురి కుమార్, బైర పాండు, దయ్యాల శ్రీను, బండ లింగయ్య, మాపు భాస్కర్, ఎమ్మ శ్రీను, కాకల్ల ఉపేందర్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.



## మృతుని కుటుంబానికి 20 వేలు ఆర్థిక సాయం



భువనగిరి బిజెపి ఎంపీ అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్య గౌడ్

అడ్డగూడూరు, ఏప్రిల్ 16 ప్రజా జ్యోతి న్యూస్,ః:, అడ్డ గూడూరు మండలం, చిన్న పడిశాల గ్రామానికి చెందిన పూజారి యాదయ్య గౌడ్ వయస్సు 58 ఇటీవల తాటి చెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశత్తు జారీ కింద పడి మృతి చెందాడు ఇట్టి విషయం తెలుసుకున్న భువనగిరి మాజీ ఎంపీ బిజెపి పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ సహకారంతో గౌడ కులస్తులు, భాజపా నాయకులు కలిసి 20వేల రూపాయలు ఆర్థిక సాయం చేయడం జరిగిందిఈ కార్యక్రమంలో గౌడ కులస్తులు, భాజపా నాయకులు పూజారి బిక్షం గౌడ్, అంబటి పెద్ద యాదయ్య గౌడ్, ముస్కు మధుకర్ రెడ్డి, ననబోతు నరేష్, ఓర్సు మహేష్, తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ విద్యార్థులు ఉచిత ఆన్‌లైన్ పాలిటెక్నిక్ కోచింగ్‌ను వినియోగించుకోవాలి



కొండ మల్లేపల్లి, ఏప్రిల్ 16, ప్రజా జ్యోతి: పదవ తరగతి వార్షిక పరీక్షలకు హాజరైన ప్రభుత్వ పాఠశాలల, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకులలకు చెందిన విద్యార్థిని, విద్యార్థులకు పాలిటెక్నిక్ కళాశాలల్లో ప్రవేశాలకు నిర్వహించే పాలీసెట్ 2024 ప్రవేశ పరీక్ష కొరకు జూమ్ యాప్ ద్వారా ఉచితంగా ఆన్ లైన్ శిక్షణ ఇస్తున్నట్లు కొండమల్లేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు పనిచేయుచున్న గణితోపాధ్యాయులు కొలనుపాక శ్రీపతిరావు తెలియజేశారు. గణిత మరియు భౌతిక, రసాయన శాస్త్రాలలో ఈ శిక్షణ ఉంటుందని ఈ శిక్షణ వివిధ గురుకుల కళాశాలల్లో ప్రవేశ పరీక్ష వ్రాయడానికి కూడా ఉపకరిస్తుందని 2018వ సంవత్సరం నుండి ఈ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గతంలో ఈ శిక్షణ పొందిన విద్యార్థులు చక్కటి ర్యాంకులు సాధించి అగ్రశ్రేణి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ప్రవేశం పొంది ఆ తర్వాత ఈ సెట్ ద్వారా అగ్రశ్రేణి కళాశాలలో ప్రవేశం పొందాలని తెలిపారు. కావున ఆసక్తిగల ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు 9848891860 నెంబర్ ను సంప్రదించాలని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు పదోతరగతి తర్వాత జీవితంలో స్థిరపడడానికి మంచి విద్యను ఎన్నుకోవడానికి పాలిటెక్నిక్ పరీక్షకు ఆన్లైన్ కోచింగ్ సెంటర్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు.

## బిజెపి పట్టణ ఉపాధ్యక్షునిగా అయిలి సందీప్ గౌడ్ నియామకం

సందీప్ గౌడ్‌కు నియామక పత్రం అందజేస్తున్న నంద గణేష్



ఆలేరు,, మార్చి 16, (ప్రజాజ్యోతి): ఆలేరు మున్సిపాలిటీ బిజెపి పట్టణ ఉపాధ్యక్షునిగా ఆయిల్ సందీప్ గౌడ్ నియమిస్తూ పట్టణ అధ్యక్షుడు నంద గంగేష్ నియామక పత్రం అందజేశారు. మంగళవారం ఆలేరు పట్టణంలోని పార్టీ కార్యాలయం జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో గంగేష్ నుంచి నియామక పత్రం అందుకున్న సందీప్ గౌడ్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన అధ్యక్షులకు, పార్టీ పెద్దలకు ధన్యవాదాలు తెలుపుతూ పార్టీ సిద్ధాంతాలకు, ఆదర్శాలకు అంకితమై నీతి, నిజాయితీ, క్రమశిక్షణతో సహచార కార్యకర్తలు, పార్టీ కమిటీ సభ్యులతో కలిసి పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటే పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని, పార్లమెంట్ ఎన్నికలలో బిజెపి జయకేతనం వేసేందుకు శయశక్తుల కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ అసెంబ్లీ కన్వీనర్ చిరిగే శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షుడు బడుగు జహంగీర్, పట్టణ ప్రధాన కార్యదర్శి కల్లెం రాజు గౌడ్, వడ్డేమాన్ నరేందర్, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కామిటికారి కృష్ణ, నాయకులు పంపరి లక్ష్మీనారాయణ, పగడాల శ్రీనివాస్, పూల హనుమంతు, బోట్ల సంపత్, ఎండి మక్సుద్, ఎలుగల వెంకటేష్, దాసి మహేష్ తదితరులు ఉన్నారు.

## రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో మదనపల్లిలో ఉచిత వైద్య శిబిరం

వృద్ధురాలని పరీక్షిస్తున్న వైద్యురాలు.




ఆలేరు, మార్చి 16, (ప్రజాజ్యోతి): ఆలేరు మండలం మదనపల్లి గ్రామంలో మంగళవారం రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో 60 ఏళ్ళు దాటిన వృద్ధులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. మొబైల్ మెడికేర్ యూనిట్ కార్యక్రమంలో భాగంగా డాక్టర్ చల్ల జయశ్రీ, వైద్య బృందం వృద్ధులకు పలు వైద్య పరీక్షలు నిర్వహించి 74 మందికి ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ జిల్లా కమిటీ వైస్ చైర్మన్ దిడ్డి బాలాజీ, ఎస్పీ ఉపేందర్ రావు, ఎస్పీ స్పందన, లావణ్య, రేణుక తదితరులు ఉన్నారు.

## మనస్థాపంతో వ్యక్తి ఆత్మహత్య

మిర్యాలగూడ, ఏప్రిల్ 16, ( ప్రజాజ్యోతి ): భార్య, పిల్లలు దూరం అయ్యారన్న మనస్థాపం తో వ్యక్తి ఆత్మహత్య కు పాల్పడ్డ సంఘటన మంగళవారం మిర్యాలగూడ మండలం అవంతిపురం శివారు బాలాజీ నగర్ టౌన్ షిప్ లో చోటుచేసుకున్నట్లు రూరల్ ఎసై కె. నరేష్ తెలిపారు. కొత్తపేట గ్రామం ఎర్ర కాలువ తండాకు చెందిన తేజావత్ నరసింహ (35 ) కూలీగా జీవనం సాగిస్తున్నాడు.గత సంవత్సర కాలం నుండి భార్యతో కాపురం విషయంలో గొడవలు అయ్యి పెద్దమనుషుల సమక్షంలో విడాకులు తీసుకొని విడిగా ఉంటుంన్నాడని, తన భార్య పిల్లలకు దూరంగా ఉంటున్నారని మానసికంగా బాధపడుతూ మంగళవారం ఉదయం సుమారు 9 గంటలకు మిర్యాలగూడ మండలం అవంతిపురం గ్రామ శివారులో గల బాలాజీ నగర్ టౌన్ షిప్ లో ఒక చెట్టుకు తాడుతో ఉరివేసుకొని చనిపోయి ఉన్నాడు. ఇట్టి విషయమై అతని తల్లి తేజవత్ లాలి పోలీస్ స్టేషన్ నందు దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



# అనాధకు దహన సంస్కారాలు

**ఊరంతా ఆయనకు బంధువులే కడసారి వీడ్కోలు పలికి ఋణం తీసుకున్న గ్రామం**



హాలియా, ఏప్రిల్ 16 (ప్రజా జ్యోతి) : అనుముల మండలం పేరూరులో మరణించిన మోహన్ రావు అనాధకు గ్రామస్తులు మంగళవారం దహన సంస్కారాలు నిర్వహించి మానవత్వం చాటుకున్నారు. పేరూరులో 30 సంవత్సరాలు గా ఉంటున్న మోహన్ రావు ఎక్కడి నుంచి వచ్చాడో తెలియదు కానీ ఇంటింటికి తిరిగి అన్నము డబ్బులు అడుక్కు తినేవాడని గ్రామస్తులు తెలిపారు.గ్రామంలో ప్రజలతో అవినాభావ సంబంధంగా ఊట్లో వారిని వరుసలు పెట్టి అమ్మా నాన్న అన్నా వదిన అక్క బావ తమ్ముడు చెల్లి అని ప్రేమగా ఆప్యాయంగా పలకరిస్తూ గ్రామంలో ఆత్మీయత పొందాడు. మోహన్ రావుకు ఆస్తిపాస్తులు లేవు. ఎక్కడి నుంచి వచ్చాడో 30 సంవత్సరాల నుండి ఇక్కడే జీవనం కొనసాగిస్తూ గ్రామ ప్రజలతో కలియ తిరుగుతూ ప్రేమ అనురాగాలను సంపాదించాడు.మోహన్ రావుకు ఎటువంటి దురలవాట్లు లేవు సాదాసీదా జీవనం గడుపుతూ అందరితో కలిసి తిరిగేవాడు.అవసరం ఉంటే పైసలు అడుక్కునే వాడు.అటువంటి మోహన్ రావు సోమవారం మరణించడంతో గ్రామస్తులు అందరూ కలిసి మంగళ వారం ఘనంగా అంత్యక్రియలు జరిపామని తెలిపారు.

## 1201 పోలింగ్ కేంద్రాల్లో వెబ్ క్యాస్టింగ్

**మొదటి పేజీ తరువాయి...**

ఈ నెల 18న నోటిఫికేషన్ విడుదలతో నామినేషన్ ప్రక్రియ మొదలవుతుందని ఆదిశగా జిల్లాలో ఎం.సి.సి బృందాలు నిరంతరం నిఘా ఉంచాలని సూచించారు.అన్ని చెక్ పోస్టుల్లో మరింత నిఘా ఉంచాలని జిల్లాలో అక్రమ మద్యం,నగదు,బంగారం ఇతర వస్తువులు రాకుండా పటిష్ఠ చర్యలు చేపట్టాలని అన్నారు.వచ్చే 18న రెండో విడత ర్యాండమైజేషన్ చేపడుతామని అలాగే సింబల్స్ ప్రక్రియలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు.నాలుగు నియోజక వర్గాల్లో పోలీస్, సెక్టార్ అధికారులు సమావేశాలు ఏర్పాటు చేసుకోవాలని,జిల్లాలో 1201 పోలింగ్ కేంద్రాల్లో వెబ్కాస్టింగ్ తో పాటు సమస్యాత్మక కేంద్రాల్లో లోనా బయట కూడా వెబ్కాస్టింగ్ చేపట్టాలని సూచించారు.సీజర్ లో 181 కేసులకు గాను 162 కేసులు పరిశీలన తదుపరి విడుదల చేశామని అన్నారు.పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ నియమించిన బృందాలు పకడ్బందీగా చేపట్టాలని జిల్లాలో ఎన్నికల నిర్వహణ సిబ్బంది అలాగే ఇతర అధికారులు 7194 మంది ఉన్నారని అలాగే 85 సంవత్సరాలు పైబడిన వృద్ధులు 6070, 40 శాతం అంగవైకల్యం ఉన్న 16949 మందికి 12 డి అందించాని ప్రతి ఒక్కరు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సద్వినియోగం చేసుకునేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఆయా నియోజక వర్గంలో పేసిలిటేషన్ కేంద్రాలు ఏర్పాటు చేశామని అలాగే ఇతర జిల్లాల కూడా ఫ్రీసిలిటేషన్ కేంద్రాలు ఏర్పాటు చేయడం వలన ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవచ్చని తెలిపారు. త్వరలో రెండో ర్యాండమైజేషన్ నిర్వహిస్తామని సూచించారు.ఈ సమావేశంలో అదనపు ఎస్పీ నాగేశ్వర రావు,ఆర్.డి.ఓ లు సూర్యనారాయణ,వేణు మాధవ్,శ్రీనివాస్,నోడల్ అధికారులు,తహశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.



# చామల కిరణ్ కుమార్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

**భువనగిరి పార్లమెంట్ ఇంచార్జ్ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి.**





భువనగిరి, ఏప్రిల్ 16 ప్రజాజ్యోతి: భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని, మునుగోడు లో ఎన్నికలలో తనను ఓడిపోవడానికి పని చేసిన,అందరికీ రిటర్న్ గిఫ్ట్ ఇచ్చానని, భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం ఇంచార్జ్ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన భువనగిరి పట్టణంలోని శ్రీ సాయి,కన్వెన్షన్ హాల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు.లక్షల కోట్లు పెట్టి కట్టిన కాలేశ్వరం కూలిపోతుందన్నారు. జగదీశ్వర్ రెడ్డి అవినీతి చట్టాలు విప్పి.త్వరలోనే అతడిని జైలుకు పంపిస్తానని హెచ్చరించారు.మేముఉమ్మడి జిల్లాలో 11 సీట్లు ఎలా గెలిచామని అన్నారు. భువనగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే కుంభం మాట్లాడుతూ నన్నుఏవిధంగానైతేగెలిపించారో,అంతకు రెట్టింపుగా కార్యకర్తలు కష్టపడి పని చేసి చామల కిరణ్ కుమార్ రెడ్డి ని భారీ మెజారిటీ తో గెలిపిం చాలని కోరారు. అలాగే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం లో అనేక సంక్షేమ పథకాలు వచ్చాయని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నాయకత్వం లో అందరు కలిసి తెలంగాణ లో దాదాపు 15ఎంపీ సీట్లు గెలిచి గిఫ్ట్ ఇవ్వాలని.ముఖ్యంగా భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ని అత్యధిక మెజారిటీ తో గెలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో,పున్న కైలాస్ నేత,పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ పోతం శెట్టి వెంకటేశ్వర్లు,ప్రమోద్ కుమార్ తంగళ్ళపల్లి రవికుమార్ మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి పడమటి పావని జిల్లా అధ్యక్షురాలు,నీలం పద్మ మైనారిటీ నాయకులు అవేస్ చిస్తీ,మజహర్,తాహేర్,ఏజాస్ ఆబెద్ అలీ,సలావొద్దీన్ బర్రె జాంగిర్,కృష్ణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీల సందర్శన

**-సీపీఎం పార్టీ కూలీలకు అండగా ఉంటుందన్న చంద్రమౌళి**



నాంపల్లి,ఏప్రిల్,16(ప్రజాజ్యోతి):గ్రామపంచాయతీ పరిధిలోని నల్లవాగులో ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలను సీపీఎం మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి సందర్శించినారు. ఉపాధి హామీ కూలీలతో మాట్లాడి అక్కడున్న పరిస్థితులను తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ పని ప్రదేశంలో టెంటు, మంచినీటి సౌకర్యం, ప్రధమ చికిత్స కిట్టు ఏవీ లేవన్నారు. ఎర్రటి ఎండను సైతం లెక్కచేయకుండా పనిచేస్తే కనీస కూలి 100 రూపాయలు కూడా గిట్టుబాటు కావట్లేదు అని కార్మికులు తెలిపినట్టు చెప్పారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు కనీస వేతనం రోజుకు 600 రూపాయలు కొలతలతో నిమిత్తం లేకుండా ఇవ్వాలని పని ప్రదేశంలో అన్ని సౌకర్యాలు కల్పించాలని, వారానికి ఒకసారి ప్లేసిప్ట ఇవ్వాలన్నారు. కార్పొరేట్ కంపెన రోజు కూలి రూ. 600 ఇవ్వాలని మిగతా సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేసారు. పథకం కేంద్ర ప్రభుత్వం తేవడం అంటే దీని వెనకాల కమ్యూనిస్టు, సీపీఐ కమ్యూనిస్టు పార్టీ నాయకుల పార్లమెంట్ సభ్యులు పోరాట ఫలితమిది 2004లో ఏర్పడిన యూపీఏ ప్రభుత్వానికి కమ్యూనిస్టు పార్టీ బయట నుండి మద్దతిస్తూ అప్పుడున్న మన్మోహన్ సింగ్ ప్రభుత్వం మీద ఒత్తిడి తెచ్చిన ఫలితంగా ఈ పథకము అమలులోకి రావడం జరిగింది. ప్రస్తుత కేంద్రంలో ఉన్న బీజేపి ప్రభుత్వము ఈ పథకాన్ని ఎత్తివేయాలని చూస్తు బడ్జెట్లో నిధులు భారీగా తగ్గించి వేసింది.మరొకసారి బీజేపి ప్రభుత్వము కేంద్రంలో వస్తే ఈ ఉపాధి పథకానికి. మంగళం పాడుతుంది. ఎంతో పోరాట ఫలితంగా ఏర్పడిన ఈ పథకాన్ని రక్షించుకోవాలంటే పార్లమెంటులో మన తరపున మాట్లాడే కమ్యూనిస్టు పార్టీ పార్లమెంట్ సభ్యులు అవసరం అందుకే భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం అభ్యర్థి అయిన ఎండి జాంగిర్ కి ఓటేసి గెలిపించవలసిన బాధ్యత మన పైన ఉన్నదన్నారు. మీరందరూ సుత్తి కొడవలినక్షత్రం గుర్తుపైన ఓటు వేసి గెలిపించాలని కోరుచున్నాం . కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యుడు కొమ్ము లక్ష్మయ్య, కర్నే వెంకన్న, రాములు, కృష్ణయ్య, సైదులు, వెంకటయ్య, రవి, సైదమ్మ, యాదమ్మ, సుజాత, రాములమ్మ, అలివేలు, రేణుక, తదితరులు పాల్గొన్నారు.

## మైనారిటీ లంతా ఏకమై భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల,కిరణ్ ను భారీ మెజారిటీ తో గెలిపించాలి

**రఫీ యొద్దీన్ గౌరీ టీపీసీసీ మైనారిటీ రాష్ట్ర కార్యదర్శి**



భువనగిరి,ఏప్రిల్ 16 (ప్రజాజ్యోతి ): భువనగిరి పట్టణంలోని సాయి కన్వెన్షన్ కన్వెన్షన్ హాల్లో జరిగిన,భువనగిరి పార్లమెంట్ సమావేశంలో పాల్గొన్న టిపిసిసి మైనార్టీ,ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ రఫీ యొద్దీన్ గౌరీ ఈ సందర్భంగా మాట్లాడుతూ ముస్లిం,మైనార్టీలందరు అందరూ కాంగ్రెస్ పార్టీకి అండగా,నిలవాలి.రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో మతతత్వ శక్తులకు వ్యతి రేకంగా ఓటు వేసి కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలని అన్నారు.అదే విధంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన నాలుగు శాతం రిజర్వేషన్ అయినా గాని సెక్యులర్,పార్టీ అయిన కాంగ్రెస్ పార్టీకి,దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీకి,ముస్లింలందరూ ఓట్లు చీలకుండా కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి,చామల కిరణ్ కుమార్ రెడ్డి భారీ,మెజార్టీతో గెలిపించాలని ముస్లిం మైనారిటీ లను కోరారు.

## ఆపదలో రోగులను ఆదు కుంటున్న భువనగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే కూతురు కుంభం కీర్తి రెడ్డి



భువనగిరి,ఏప్రిల్ 16 (ప్రజాజ్యోతి): భువనగిరి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి లో సామాన్య మహిళలు కాన్పు కోసం తీవ్ర కడుపు నొప్పితో బాధ పడు తున్నారని తనకు తమ పార్టీ కార్యకర్తల ద్వారా తెలిసిందని. తెలిసిన వెంటనే ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి డాక్టర్లతో, మాట్లాడి వారికి వైద్య సదు పాయలు కల్పించాలని కోరడం, జరిగిందని అన్నారు. నేడు ఇద్దరు మహిళలకాన్పు జరిగి పండంటి బిడ్డలకు జన్మనిచ్చారాని వారి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసు కున్నానని అన్నారు.ఎవ్వరికైనా ఎటువంటి,ఆపద వచ్చిన తన తండ్రి భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ని లేదాఒక మానవతా,వాదిగా నన్ను సంప్రదించాలని కోరారు. ఈ సందర్భంగా కాన్పులు జరిగిన మహిళల తల్లులు మాట్లాడుతూ,చీకటిలో కాన్పు కోసం,ఎక్కడికి వెళ్లాలో తెలియక ఎమ్మెల్యే కూతురు కి విషయం చెప్పడంతో మానవతా దృక్పధం తో వెంటనేఆసుపత్రి లో చేర్పించి కాన్పులు చేయించారని అన్నారు.తండ్రి కి తగ్గ కూతురు ఆపదలో ఆదుకోవడం సంతోషం గా ఉందని.కీర్తి రెడ్డి వారి భర్త పిల్లలు చల్లగా ఉండాలని మనసారా దీవించారు.ఆమె వెంట మున్సిపాలిటీ చైర్మన్ పోతం శెట్టి వెంకటేష్ కూర వెంకటేష్ శంకర్ తదితరులు ఉన్నారు.

# నేడు దేవలమ్మ నాగారంలో రాములోరి కళ్యాణం

**సీతారాముల కళ్యాణం కు ఏర్పాట్లు పూర్తి**

**చైర్మన్ దాచేపల్లి మనోహార్ గుప్త**





చౌటుప్పల్ ఏప్రిల్ 16 ( ప్రజా జ్యోతి ) ప్రసిద్ధ పుణ్యక్షేత్రం చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగారంలో గల సీతారామాంజనేయ స్వామి దేవాలయం రాములోరి కల్యాణానికి సిద్ధమైంది. శ్రీరాముని కళ్యాణం వేడుకలను కన్నుల పండువగా జరిపేందుకు భక్తుల కోసం ప్రత్యేక చాలువ పందిరిలు నిర్మించమని శ్రీ సీతా రామాంజనేయ స్వామి దేవాలయ చైర్మన్ దాచేపల్లి మనోహార్ గుప్తా తెలిపారు.

బుధవారం రామాల శిల్పకళా శోభిత కళ్యాణ మండపంలో అంగరంగ వైభవంగా జరగనుంది. కళ్యాణ తంతు ఉదయం11 గంటలకు ప్రారంభమై గంటలకు 12:30 ముగుస్తుంది. సీతారామాంజనేయ స్వామి దేవాలయ చైర్మన్ మనోహార్ గుప్త -వసంత, ఎంపీటీసీ సురుగు రాజమ్మ – జంగయ్య గౌడ్ దంపతులు, దాచేపల్లి సతీష్ కుమార్ -స్రవంతి స్వామి వారి కళ్యాణానికి ముత్యాల తలంబ్రాలు, పట్టు వస్త్రాలు ఎదులబడ్ వాస్తవ్యులు వనపర్తి రాజేశ్వర్ – రాధా కుమారులు వనపర్తి బుచ్చిబాబు -శ్వేతా, శ్రీకాంత్ – అలేఖ్య లు సమర్పించనున్నారు.

సీతారామాంజనేయ స్వామి కళ్యాణం మహోత్సవం తిలకించేందుకు అధిక సంఖ్యలో బక్తులు హాజరవుతారని దేవాలయ కమిటీ భవిస్తున్నారు. ఆలయంలో నిత్య పూజల తరువాత సుమారు 10:30 గంటల ప్రాంతంలో సీతారామచంద్రులను ప్రత్యేక వాహనంలో కల్యాణోత్సవ వేదిక వద్దకు తీసుకెళ్తారు. పూలతో అలంకరించిన వేదికపై వారిని అధిష్టింపజేస్తారు. కల్యాణం పూర్తయ్యాక భక్తులకు తలంబ్రాలను పంపిణీ చేయనున్నట్లు చైర్మన్ దాచేపల్లి మనోహార్ గుప్త తెలిపారు.

# వడదెబ్బపై అప్రమత్తంగా ఉండాలి

**ఉష్ణోగ్రతలో హెచ్చుతగ్గులని గుర్తించి ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలి.**

**జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు.**

సూర్యాపేట కలెక్టరేట్,ఏప్రిల్ 16(ప్రజాజ్యోతి):వాతావరణంలో మార్పుల పట్ల ప్రజలను అప్రమత్తం చేయాలని,ఎండకు తోడు వడగాలులు,ప్రకృతిలో మార్పులు,వర్షం వస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ వెంకట్రావు కోరారు.జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో,అన్ని శాఖల జిల్లా అధికారులతో కలిసి వడదెబ్బ పై సమన్వయ సమీక్ష సమావేశం నిర్వహించారు.ప్రజలు ఎండ నుంచి రక్షణ కొరకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు.ఉష్ణోగ్రత పెరుగుతున్న దృశ్యా అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో అవగాహన కార్యక్రమాలు అందరి మండల అధికారుల సమన్వయంతో చేయాలని తెలిపారు.వడదెబ్బ బారిన పడితే 108కు సమాచారం ఇస్తే సిబ్బంది తక్షణ అక్కడకు చేరుకుంటారని చికిత్స అందిస్తారని,దగ్గరలోని ఆసుపత్రికి తీసుకెళ్తారని తెలిపారు ప్రతి మండలంలో మెడికల్ ఆఫీసర్,సూపర్వైజర్ ఏ.ఎన్.ఎంలతో కూడిన టీం ఏర్పాటు చేశామని వేసవికాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వారి ఆధ్వర్యంలో విస్తృతంగా ప్రచారం చేయాలని ఆదేశించారు.ఖద్దరు దుస్తులు ధరించి,బయటకు వెళ్ళినప్పుడు గొడుగు చలవ కళ్లద్దాలు ధరిస్తే మంచిదని ఎండ వేడిమి కి శరీరంలో నీరు ఆవిరి కానందున దాహం వేసినా వేయకున్నా తరచుగా మంచినీళ్లు తీసుకోవడం మంచిదని,పండ్ల రసాలు ఎక్కువగా తీసుకోవాలని,మద్యం కాఫీ టీలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు.అన్ని శాఖల సిబ్బంది సమన్వయం చేసుకుంటూ ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు.సూర్యాపేట ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రత్యేకంగా ఐదు పడకలు వడదెబ్బ బారిన పడ్డ వాళ్ళ కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు.గ్రామీణ అభివృద్ధి సంస్థ కు సంబంధించిన ఉద్యోగులు వారి శాఖ పరిధిలో,అంగన్వాడి కార్యకర్తలు,ఇతర గ్రామ స్థాయి అధికారులతో కలిసి ప్రత్యేక అవగాహన కల్పించాలని,ప్రజలను ఆ దిశగా అప్రమత్తం చేయాలని తెలిపారు.అనంతరం కరపత్రాలు విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కోటచలం,జిల్లా టాస్క్ ఫోర్స్ బృంద సభ్యులు, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ వెంకటరమణ,డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి,డి దబ్బు వెంకటరమణ,ఏయేచ్ఓ ఏ.కుమార స్వామి,డిపిఓ కె.సూరేష్ కుమార్,డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ నిరంజన్,చంద్రశేఖర్ ఇతర ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.





# భారత దేశంలో ఇండియా కూటమి అధికారంలోకి రాబోతుంది

**కాంగ్రెస్ అభ్యర్థిని దేశంలోనే అత్యధిక మెజారిటీతో గెలిపించాలి..**

**జూన్ 9న భారత ప్రధానిగా రాహుల్ గాంధీ బాధ్యతలు..**

**బిఆర్ఎస్, బిజెపి తప్ప అన్ని పార్టీలను కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఓట్లు అడగండి**

**పార్లమెంటు ఎన్నికల తర్వాత బి ఆర్ ఎస్ పార్టీ కనుమరుగు.**

**మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

కోదాడ టౌన్ ఏప్రిల్ 16 (ప్రజా జ్యోతి): బిజెపి పార్టీ మతపరంగా ప్రజలను విభజించి రాజకీయంగా లబ్ది పొందే ప్రయత్నం తప్ప మరొకటి లేదని భారీ నీటిపారుదల, సివిల్ సప్లై శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం కోదాడ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యేహాపద్మావతి రెడ్డి తో కలిసి రేపు 18న సాయంత్రం ఐదు



గంటలకు కోదాడ లో జరిగే పార్లమెంటు కోదాడ నియోజకవర్గ ఎన్నికల సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేసేందుకు ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. విభజన హామీల్లో భాగంగా పార్లమెంటులో చట్ట ప్రకారం తెలంగాణకు రావాల్సిన సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ, కాజీపేట రైల్వే కోచ్, బయ్యారం స్టీల్ ప్లాంట్, హైదరాబాదులో రెండున్నర లక్షల కోట్లతో 50 లక్షల ఐటి ఉద్యోగాలు వంటి హామీలు అమలు చేయకుండా మోసం చేసిన బిజెపి పార్టీ తెలంగాణ ప్రజలకు క్షమాపణలు చెప్పాలన్నారు. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని చెప్పి వారి ఆదాయాన్ని పూర్తిగా తగ్గించిందని అన్నారు.బిఆర్ఎస్ పార్టీ 10 సంవత్సరాలు కెసిఆర్ రాజుల తెలంగాణను పాలిస్తే అధికారం పోయిన వంద రోజుల్లోనే పార్టీ ఖాళీ అయిందని పార్లమెంట్ ఎన్నికల తర్వాత బి ఆర్ ఎస్ పార్టీ పూర్తిగా కనుమరుగవుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రఘువీర్ రెడ్డికి దేశంలోనే అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

# ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తుండగా ట్రాక్టర్‌ను సీజ్ చేసిన ఎస్ఐ రామ్మూర్తి



కొండ మల్లేపల్లి, ఏప్రిల్ 16, ప్రజా జ్యోతి: కొండ మల్లేపల్లి పట్టణ కేంద్రంలోని దేవరకొండ రోడ్డు లో మంగళవారం ఉదయం 6:00 గంటలకు అక్రమంగా ఏలాంటి అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ ను పట్టుకొని కేస్ నమోదు చేసి, ట్రాక్టర్ ని సీజ్ చేసినట్లుగా ఎస్ఐ రామ్మూర్తి ఒక ప్రకటనలో తెలిపారు.

# బిజెపి మేనిఫెస్టోలో బీసీ రిజర్వేషన్ల ఊసే లేదు

**బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధనుంజయ నాయుడు వ్యాఖ్య**



మఠంపల్లి ఏప్రిల్ 16 ప్రజా జ్యోతి: ఇటీవల బీజేపీ పార్టీ ప్రకటించిన తన ఎన్నికల మేనిఫెస్టోలో బీసీ రిజర్వేషన్లతో పాటు బీసీలకు అమలు చేసే ఇతర పథకాల ప్రస్తావనే లేదని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధూళిపాళ ధనుంజయ నాయుడు వ్యాఖ్యానించారు. మంగళవారం నాడు ఆయన మఠంపల్లి మండల సిపిఐ కార్యదర్శి అమరారపు పున్నయ్యతో కలిసి పాత్రికేయులతో మాట్లాడుతూ బిజెపి మేనిఫెస్టోలో బీసీ కులాల అభివృద్ధికి సంబంధించిన చిన్న విషయం కూడా లేదని అయితే ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ పార్టీ కుల గణన చేసి విద్యా మరియు ఉద్యోగాలలో 50% రిజర్వేషన్ పెంచుతామని హామీ ఇవ్వడం పట్ల ఆయన కాంగ్రెస్ పార్టీకి ధన్యవాదాలు తెలియజేశారు

అంతేకాకుండా స్థానిక సంస్థల రిజర్వేషన్లను 50 శాతానికి పెంచుతామని బీసీ బిల్లు పెట్టి బీసీలకు అసెంబ్లీ మరియు పార్లమెంట్ ఎన్నికల్లో 50% రిజర్వేషన్లు కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇవ్వడం పట్ల ఆయన హర్ష వ్యక్తం చేశారు.అలాగే కేంద్రంలో బీసీలకు ఒక ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసి బడ్జెట్ పెంచి అనేక పథకాలు పెడతామని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిందని కానీ బిజెపి మేనిఫెస్టోలో నరేంద్ర మోడీ ఒక బీసీ అయి ఉండి కూడా బీసీ అభివృద్ధికి ఎలాంటి తోడ్పాటు అందించడం లేదని బిజెపి పార్టీ పచ్చి బీసీ వ్యతిరేక పార్టీ అని అర్థమవుతుందని అందువల్ల రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో బీసీ లందరూ బిజెపికి వ్యతిరేకంగా ఓటు వేయాలని మళ్లీ నరేంద్ర మోడీ అధికారంలోకి వస్తే రాజ్యాంగం ప్రమాదంలో పడే అవకాశం ఉందని ఒకే దేశము ఒకే ప్రజ ఒకే నాయకుడు అనే నినాదంతో ముందుకు వెళుతున్నాడని కాబట్టి బీసీ ఓటర్లందరూ చైతన్యంతో ఆలోచన చేసి బిజెపికి వ్యతిరేకంగా ఓటు వేసి ఈ దేశ ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని ఆయన కోరారు.దేశ జనాభాలో సగభాగమైన బీసీలకు రాజకీయ రిజర్వేషన్ కల్పించాల్సిన బాధ్యత ప్రతి రాజకీయ పార్టీపై ఉన్నదని బీసీలకు బడ్జెట్లో ప్రతి సంవత్సరం రెండు లక్షల కోట్ల రూపాయల నిధులు కేటాయించాలని ధనుంజయ నాయుడు డిమాండ్ చేశారు.

# నామినేషన్ల స్వీకరణ ప్రక్రియకు నియమించిన సిబ్బంది జాగ్రత్తగా విధులు నిర్వహించాలి

**నామినేషన్ల సందర్భంగా ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా నామినేషన్ల ప్రక్రియను పూర్తి చేయాలి**

**జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన**





నల్లగొండ ఏప్రిల్ 16(ప్రజాజ్యోతి): లోక సభ ఎన్నికల సందర్భంగా నామినేషన్ల స్వీకరణ ప్రక్రియకు నియమించిన సిబ్బంది అందరూ జాగ్రత్తగా విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన ఆదేశించారు. మంగళవారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన లోకసభ ఎన్నికల రిటర్నింగ్ అధికారి




చాంబర్లో నామినేషన్ల స్వీకరణ ప్రక్రియకు నియమించిన అధికారులు, సిబ్బందితో సమావేశమయ్యారు. నామినేషన్ల స్వీకరణ సందర్భంగా పాటించే ప్రక్రియలను ఒక్కో సిబ్బంది తో వారు చేయవలసిన విధుల పై జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. నామినేషన్ల సందర్భంగా ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా నామినేషన్ల ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నామినేషన్లు దాఖలు చేసే అభ్యర్థులు సమర్పించే బ్యాంకు ఖాతా, ఫోటోగ్రాఫ్, ప్రతిపాదకులు తదితర అంశాలకు సంబంధించి సూచనలు చేశారు. నామినేషన్లకు సంబంధించి సిబ్బందికి పూర్తి అవగాహన కలిగి ఉండాలని, నామినేషన్ల కోసం ప్రత్యేకించి హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని, ప్రతిరోజు ఎన్నికల సంఘానికి పంపించే నివేదికలు జాగ్రత్తగా పరిశీలించి పంపించాలని ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ లోకసభ ఎన్నికల సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జిల్లాస్థాయి కంట్రోల్ రూమ్, ఎన్నికల అనుమతులను ఇచ్చే సువిధ విభాగం, ఎన్నికల వ్యయనిర్వహణకు ఏర్పాటు చేసిన మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ విభాగాలను తనిఖీ చేసి ఆయా టీముల పని తీరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్పెషల్ కలెక్టర్ నటరాజ్, డిఆర్ఓ డి.రాజ్యలక్ష్మి అధికారులు తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

---

# ప్రతీ విద్యార్థిని ప్రయోజకున్ని చేయడమే నా లక్ష్యం

**చదువును నిర్లక్ష్యం చేయకుండా ప్రతీ విద్యార్థి కష్టపడి చదువుకొని పైకి రావాలి**

**మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి**



నల్లగొండ ఏప్రిల్ 16(ప్రజాజ్యోతి): నల్గొండలోని కోమటిరెడ్డి ప్రతీక్ మెమోరియల్ ప్రభుత్వ బాలుర జూనియర్ కాలేజీలో కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా ఈ నెల 5 నుంచి అందిస్తున్న ఎప్ సెట్ పరీక్షల కోచింగ్ సెంటర్ ను కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ ఛైర్మన్ గా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సందర్శించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో మంత్రి మాట్లాడుతూ నల్గొండలో చదువుకోవాలనుకునే ప్రతీ విద్యార్థికి అండగా ఉంటానని..... చదువును నిర్లక్ష్యం చేయకుండా ప్రతీ విద్యార్థి కష్టపడి చదువుకొని పైకి రావాలని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆకాంక్షించారు. ఇప్పటికే జిల్లాలో స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్ ను ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేశామని, ఎలక్షన్ కోడ్ ముగిసిన వెంటనే పనులు ప్రారంభిస్తామని విద్యార్థులకు తెలియజేశారు. కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా అందిస్తున్న ఈ కోచింగ్ కేంద్రంలో జిల్లాలోని ప్రభుత్వ మరియు ప్రైవేటు జూనియర్ కాలేజీల్లో ఇంటర్మీడియట్ పూర్తిచేసుకున్న విద్యార్థిని, విద్యార్థులకు ఉచితంగా ఎప్ సెట్ కోచింగ్ అందిస్తున్నామని ఆయన తెలిపారు. ఒక్క కోచింగ్ మాత్రమే కాకుండా ఉచిత హాస్టల్, భోజన వసతి మరియు ఉచిత స్టడీ మెటీరియల్ ను కూడా అందిస్తున్నమని ఆయన వివరించారు. విద్యార్థులకు కోచింగ్ ఇవ్వడమే కాదు.. రోజువారీ పరీక్షలు, వారంతపు పరీక్షలు, గ్రాండ్ టెస్ట్ లు నిర్వహిస్తూ విద్యార్థులను ఎప్ సెట్ కు సిద్ధం చేస్తున్నామని ఆయన అన్నారు. కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ ఛైర్మన్ గా శిక్షణ కేంద్రాన్ని సందర్శించిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి 300 మంది విద్యార్థులకు ఉచిత స్టడీ మెటీరియల్ ను అందించారు. అనంతరం విద్యార్థిని, విద్యార్థులతో సమావేశమై వారికి అందుతున్న సౌకర్యాలు, శిక్షణ గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులనుంచి సానుకూల స్పందన రావడంతో కోచింగ్ సిబ్బందిని అభినందించారు. విద్యార్థులందరు కష్టపడి చదువుకొని మంచి ర్యాంకులు సాధించి తల్లిదండ్రులకు, గురువులకు మరియు కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ కు పేరు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. భవిష్యత్తులో విద్యార్థులకు ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే అండగా నిలబడతానని హామీ ఇచ్చారు. రాబోయే రోజుల్లో కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ నుంచి మరిన్ని పరీక్షల శిక్షణా కార్యక్రమాలను నిర్వహించి విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ప్రతీక్ ఫౌండేషన్ సీఈఓ గోనారెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు గుమ్మల మోహన్ రెడ్డి, జెడ్పీటీసీ పాశం రాంరెడ్డి స్థానిక కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.



---



# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయాలి

**పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గం ఎన్నికల నిర్వహణకు జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఎన్నికల యంత్రాంగాలు సిద్ధంగా ఉండాలి**

**పట్టభద్రుల నియోజకవర్గం ఎమ్మెల్సీ ఎన్నికల అన్ని జిల్లాల కలెక్టర్లతో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణ విషయమై వీడియో కాన్ఫరెన్స్**

**నల్గొండ జిల్లా కలెక్టర్, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి దాసరి హరిచందన**

నల్లగొండ ఏప్రిల్ 16(ప్రజాజ్యోతి): వరంగల్– ఖమ్మం – నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గం ఎన్నికల నిర్వహణకు సంబంధిత జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఎన్నికల యంత్రాంగాలు సిద్ధంగా ఉండాలని నల్గొండ జిల్లా కలెక్టర్, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి దాసరి హరిచందన కోరారు. మంగళవారం నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి ఆమె వరంగల్ –ఖమ్మం– నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గం ఎమ్మెల్సీ ఎన్నికలతో సంబంధం ఉన్న అన్ని జిల్లాల కలెక్టర్లతో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణ విషయమై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకుగాను ఆయా జిల్లాల నుండి అవసరమైన సిబ్బంది వివరాలను, అందుబాటులో ఉన్న బ్యాలెట్ బాక్స్ ల వివరాలను తక్షణమే సమర్పించాలని కోరారు. అదే విధంగా ఎమ్మెల్సీ ఎన్నికల రూట్ మ్యాప్, ఇంటర్మీడియటరి డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాల వివరాలను సైతం సమర్పించాలని కోరారు. ఆయా జిల్లాలలో పెండింగ్ లో ఉన్న వివిధ రకాల అభ్యంతరాలను చాలని అన్నారు. జిల్లాస్థాయి అధికారులను, ప్రత్యేకించి పార్లమెంటు ఎన్నికలలో నోడల్ అధికారులుగా వ్యవహరించిన వారినే ఎమ్మెల్సీ ఎన్నికలకు సైతం నోడల్ అధికారులుగా నియమించాలని, ఎమ్మెల్సీ ఎన్నికల రూట్లు, రూట్ మ్యాప్ లు తయారు చేయాలని, అవసరమైన పోలింగ్ సామాగ్రి, వాహనాలు వంటి వాటి విషయంలో సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకోవాలని, బడ్జెట్ వివరాలను సైతం ముందే పంపించాలని కోరారు. నిర్దేశించిన సమయంలోగా అభ్యంతరాలు అన్నింటిని పరిష్కరించాలని చెప్పారు. పట్టబదులు ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటర్లు, పోలింగ్ కేంద్రాల వివరాలను ఆమె తెలియజేస్తూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి షెడ్యూల్ వెలువడిన వెంటనే ఎన్నికల నిర్వహణకు అందరూ సంసిద్ధంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా జిల్లాల నుండి జిల్లా కలెక్టర్లు, నల్గొండ రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్ తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు



# అమ్మకానికి పెట్టిన పాపను కాపాడిన మునగాల పోలీసులు

**పిల్లల అమ్మకానికి పాల్పడటం నేరం**

**ప్రోత్సహించిన ప్రలోభ పెట్టిన వారిపై**

**చట్టపరమైన చర్యలు తప్పవు.**

**సూర్యాపేట జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే.**



మునగాల ఏప్రిల్ 16 (ప్రజా జ్యోతి): సోమవారం సాయంత్రం అందాజా ఆరు గంటల సమయంలో మునగాల పోలీస్ స్టేషన్ పరిధిలోని ముద్దులచెరువు స్టేజి వద్ద గొడవ జరుగుతుందని సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి వెళ్లి గొడవ చేస్తున్న వారిని విచారించగా వారు పోలీసులను చూసి పారిపోయే ప్రయత్నం చేయగా పోలీసులు వారిని వెంబడించి పట్టుకోవడం జరిగింది. వివరాల్లోకి వెళితే నల్లగొండ జిల్లా తిరుమలగిరి సాగర్ మండలం నాయకుని తండా గ్రామానికి చెందిన మేరావత్ ఫుల్ సింగ్ అనే 60 సంవత్సరాల వ్యక్తి తన కూతురు రాజేశ్వరికి మొదటి సంతానం ఆడపిల్ల పుట్టగా మళ్లీ రెండవ సంతానం 20 రోజుల క్రితం ఆడబిడ్డ జన్మించింది. ఇద్దరు ఆడపిల్లలు పుట్టడంతో తన కూతురు రాజేశ్వరి ఆడపిల్లలను పెంచడానికి ఆర్థికంగా భారం అవుతుందని పుట్టిన పాపను ఎవరికైనా పిల్లలు లేని వారికి అమ్మే డబ్బులు సంపాదిస్తే ఆ డబ్బులతో కూతురు బాగుపడుతుందని ఆలోచించి కూతురికి విషయం చెప్తే తాను ఒప్పుకోదని తండ్రి ఏ 1 మేరావత్ ఫుల్ సింగ్ అనుకున్నాడు. తన మేనకోడలు అయినా ఏ 2 మేరవ దుర్గకు గతంలో హాస్పటల్లో పనిచేసిన పరిచయాలతో %ూ%3 షేక్ సైదమ్మ అలియాస్ సాయిబి ద్వారా పరిచయమైన ఏ 4 మూడవ రాజా నాయక్ తో పిల్లల్ని దత్తత తీసుకుని వారి గురించి వివరాలు అడగగా అతనికి తెలిసిన వారు ఉన్నారు. అని అందుకు పాపను అమ్మగా వచ్చిన డబ్బులు కొంత నాకు ఇవ్వాలని డిమాండ్ చేయడంతో ఒప్పుకున్న ఏ 1, ఏ 2 లతో %ూ%4 మూడవ రాజా తనకు అప్పటికే పరిచయం ఉన్న %ూ%5 శివనేని నాగమణి లు ఇద్దరు కలిసి ఒప్పందం చేసుకున్నారు. నేరస్తులు ఏ4, ఏ 5 ఇద్దరూ కలిసి విజయవాడకు చెందిన ఏ6 గరికముక్కు విజయలక్ష్మి ఏ7 వాడపల్లి అశోక్ కుమార్లు మధ్యవర్తులుగా ఉండి మూడు లక్షల రూపాయలకు పాపను అమ్మేటట్లు ఒప్పందం కుదుర్చుకున్నారు మొత్తం ఒప్పందంలో భాగంగా పాపను ఒకసారి చూసిన తర్వాత మాట్లాడుకుందాం అని చెప్పడంతో మునగాల మండలం ముద్దులచెరువు స్టేజి వద్దకు పాపను తీసుకుని రమ్మనగా ఏ4 ఏ5 కలిసి ఏ1, ఏ2 లు పాపతల్లి రాజేశ్వరికి తెలియకుండా మాయ మాటలు చెప్పి సోమవారం సాయంత్రం అందాజా ఆరు గంటల సమయంలో ముద్దుల చెరువు స్టేజ్ దగ్గరలో గల ఖాళీ స్థలంలోకి పాపను తీసుకువచ్చారు అదే సమయంలో ఏవంతన కూతురు రాజేశ్వరి చేతుల నుండి పాపను బలవంతంగా లాక్కొని ఏ6, ఏ 7లకు ఇవ్వడంతో రాజేశ్వరి గట్టిగా ప్రశ్నించగా మీ పాపను మీ నాన్న ఏ1మాకు 3 లక్షల రూపాయలకు అమ్మేడని చెప్పడంతో ఆమె ఏడుస్తూ తన పాపను తన దగ్గరకు తీసుకునే ప్రయత్నం చేయగాఏ 6, ఏ 7 లు ఇవ్వకపోవడంతో గట్టిగా కేకలు వేయగా చుట్టుపక్కల వాళ్ళు అక్కడకు వచ్చి విషయం ఏంటని ఆరా తీయగా తెలుసుకొని పోలీసు వారికి సమాచారం అందించగా వెంటనే మునగాల పోలీస్ వారు అక్కడికి వెళ్లడంతో పోలీసు వారిని చూసి నేరస్తులు పారిపోతుండగా వారిని వెంబడించి పోలీసులు వారిని పట్టుకుని పోలీస్ స్టేషన్కు తీసుకొని వచ్చి వారు తమ నేరమును అంగీకరించడంతో దీనిపై మునగాల పోలీస్ స్టేషన్ నందు సెక్షన్ 370 (4) ఐపీసీ, సెక్షన్ 81 ఆఫ్ జేజే యాక్ట్ ప్రకారం నేరము సంఖ్య 81/ 2024 క్రింద కేసు నమోదు చేసిఏ1, ఏ 2 , ఏ 4 నుండి ఏ సేవలను అరెస్టు చేసి నిందితులను కోర్టు నందు ఆగరుపరిచి రిమాండ్ చేయడం జరుగుతుందని, ఏ 3, ఏ 8, ఏ 9 ఏ 10 లు పరారీలో ఉన్నారని సూర్యాపేట జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్పి రాహుల్ ఎక్తే మునగాల సీఐ రామకృష్ణారెడ్డి, ఎస్ బి సి ఐ రాఘవులు, సి సి ఎస్ ఎస్ ఐ ప్రశాంత్ ,మునగాల ఎస్సై వి అంజిరెడ్డి ఏఎస్ఐ నాగేశ్వరరావు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# కొనుగోలు ధాన్యాన్ని వెంటనే ట్యాగింగ్ మిల్లులకు పంపాలి

**రైతులు ఎక్కడ ఇబ్బందులు పడొద్దు**

**ఇప్పటి వరకు రైతులకు రూ.5.50 కోట్లు చెల్లింపులు**

**జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు**

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు సూచించారు.మంగళవారం ధాన్యం కొనుగోలు,చెల్లింపులు అలాగే మౌలిక వసతులపై ఏర్పాటు చేసిన సమావేశంలో ఆదనవు కలెక్టర్ బి.ఎస్.లత తో కలసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా అన్ని కేంద్రాల్లో కొనుగోలు విధానం పారదర్శకంగా జరగాలని ఇప్పటివరకు 32,305.000 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని అలాగే రైతులకు రూ.5.50 కోట్లు జమ చేయడం జరిగిందని తెలిపారు.రైతులు నాణ్యమైన ధాన్యం తెచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని వ్యవసాయ అలాగే అనుబంధ శాఖల అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని నిరంతరం క్షేత్ర స్థాయి పర్యటనలు చేపట్టాలని సూచించారు.కొనుగోలు చేసిన ధాన్యం వెంటనే ట్యాగింగ్ మిల్లులకు పంపాలని అలాగే టాబ్ ఎంట్రీలు అదే రోజు జరగాలని సూచించారు.ఎండ తీవ్రత అలాగే అకాల వర్షాలు పడే అవకాశాలు ఉన్నందున ధాన్యం తడవకుండా తార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని సూచించారు.రైతులకు చెల్లింపుల్లో ఎక్కడ కూడా ఇబ్బందులు రావద్దని నియమించిన మండల స్థాయి అధికారులు, ప్రత్యేక అధికారులు నిరంతర పర్యవేక్షణ చేయాలని సూచించారు.ఈ సమావేశంలో డిఆర్డీఓ మధుసూదన్ రాజు,డి.ఎస్.ఓ మోహన్ బాబు,డి.ఎం.ఓ నాగేశ్వర శర్మ, డి.ఎం రాములు,మెప్మా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నల్గొండ పార్లమెంట్ నియోజకవర్గంలో అత్యధిక మెజార్టీ సాధించాలి

**రాహుల్ గాంధీని ప్రధాని చేయటమే**

**లక్ష్యంగా పనిచేయాలి :**

**కాంగ్రెస్ శ్రేణులకు మంత్రి ఉత్తమ్ పిలుపు:**



నడిగూడెం ,ఏప్రిల్ 16, ప్రజా జ్యోతి: రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పనిచేయాలని రాష్ట్ర ఇరిగేషన్,పౌరసరపరాల శాఖామంత్రివర్యులు నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.మంగళవారం మండల కేంద్రంలోని కొల్లు కోటయ్య ఫంక్షన్ హాల్ నందు నిర్వహించిన నడిగూడెం, మునగాల,మోతె మండలాల కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశానికి కోదాడ శాసన సభ్యురాలు నలమాద పద్మావతి రెడ్డి తో కలిసి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో నల్గొండ పార్లమెంట్ అభ్యర్థి కుందూరి రఘువీర్ రెడ్డి ని రాష్ట్రంలోనే భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. భారత దేశంలోనే మీలాంటి వీర సైనికులు లక్షలాది మంది ఉన్న గొప్ప కాంగ్రెస్ నియోజకవర్గం నల్గొండ అన్నారు.కాంగ్రెస్ సభ్యత్వం చేసినపుడు భారత దేశంలోనే ఎక్కువ సభ్యత్వం నాలుగున్నర లక్షలు చేసి నల్లగొండ పార్లమెంట్ నియోజక వర్గం మొదటి స్థానంలో నిలిచిందన్నారు. మా గురుంచి మీకు తెలుసు.రాజకీయం అంటే పైసలు సంపాదించడానికో, లేక పోతే అధికారం చెలాయించ డానికో అని మేము ఏనాడు భావించలేదన్నారు. నడిగూడెం మండలంలో 1994 నుండి మీరందరూ కూడా కుటుంబ సభ్యులులా గా మాతో వ్యవహరించారని మిమ్మల్ని ఎప్పటికీ మర్చిపోలేమన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీలో కష్ట పడిన వారికి ప్రాధాన్యత ఉంటుందన్నారు. గత పది ఏళ్ల నుండి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను విస్మరించిన బిజెపిని ఓడించాలన్నారు. కోదాడ హుజుర్నగర్ నియోజకవర్గాలను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీసీసీ డెలిగేట్ సభ్యులు చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు బూత్కూరి వెంక రెడ్డి,కీసర సంతోష్ రెడ్డి, కొప్పుల జైపాల్ రెడ్డి, జడ్పిటిసిలు బాణాల కవిత నాగ రాజు, పందిళ్ళ పెల్లి పుల్లారావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బుచ్చి పాపయ్య వైస్ ఎంపీపీ బడేటి వెంకటేశ్వర్లు, ఎంపీటీసీలు గుండు శ్రీను, శెట్టి జ్యోతి సతీష్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నళిని యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆదిమల్ల సురేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నల్లపాటి శ్రీనివాస్,ఎలక నరేందర్ రెడ్డి వల్లపురెడ్డి సురేందర్ రెడ్డి రామిని విజయవర్ధన్ రెడ్డి దున్న శ్రీనివాస్,గుండు శ్రీనివాస్, వేపూరి సుధీర్, గడ్డం మల్లేష్ యాదవ్ గుజ్జా అంజి, పగడాల పద్మ ప్రభాకర్ రెడ్డి,నాగిరెడ్డి లింగారెడ్డి, పల్లా వెంకటరెడ్డి గుండు విజయరామరావు గుండు లింగరాజు పల్లపు శ్రీను, కత్తి విజయ్ షేక్ ఇస్మాయిల్, ఉమా రఘువీర్, గుండు మహేందర్ నమ్మాది స్వామి, నలమాద వీరబాబు నూకపంగు వెంకటేశ్వర్లు అన్ని గ్రామ శాఖల అధ్యక్షులు కార్యదర్శులు, కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ మహిళా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

# రైతు సమస్యలపై అవగాహన లేని జిల్లా మంత్రులు

**ఫోన్ ట్యాపింగ్ పేరుతో అభివృద్ధి గాలికి...**

**సాగర్ లో నీళ్లు ఉన్న పంటలను ఎండబెడుతున్న సన్యాసులు**

**మాజీ మంత్రి గుంట కండ్ల జగదీశ్వర్ రెడ్డి**

హాలియా,ఏప్రిల్16(ప్రజా జ్యోతి): కెసిఆర్ పాలనలో చెరువులకు నీళ్లు వస్తే కాంగ్రెస్ పాలనలో రైతుకు కన్నీళ్లు వస్తున్నాయని మాజీ మంత్రి గుంట కండ్ల జగదీశ్వర్ రెడ్డి ఆరోపించారు.మంగళవారం హాలియా పట్టణంలోని లక్ష్మీ నరసింహ గార్డెన్స్ లో మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన నల్లగొండ పార్లమెంటు సన్నాహక సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొని మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితుల కారణంగా రైతులు తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్న ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోకుండా గాలికి వదిలేసారని,నాగార్జునసాగర్ ప్రాజెక్టులో నీళ్లున్న ఒక్కతడి సాగునీరు ఇవ్వలేక పోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారని మాజీ మంత్రి గుంట కండ్ల జగదీశ్వర్ రెడ్డి మండిపడ్డారు.జిల్లా మంత్రులకు అవగాహన లేక రైతుల పంటలను ఎండబెట్టిన దద్దమ్మలు జిల్లా మంత్రులని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని మభ్యపెట్టి ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు. ఫోన్ ట్యాపింగ్ పేరుతో అభివృద్ధిని పక్కదారికి పట్టిస్తున్నారని ధ్వజమెత్తారు. అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 2 లక్షల రుణమాఫీ, రైతుబంధును విస్మరించిందని రాబోయే ఎన్నికల్లో రైతులు కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. దున్నపోతు మీద వాన కురిసిన చందంగా రాష్ట్ర ప్రభుత్వం నిద్రపోతుందని ఆయన విమర్శించారు. గడచిన వందరోజుల కాంగ్రెస్ పాలనలో 200 మంది రైతులు మృతి చెందారని ఆరోపించారు.పార్లమెంట్ ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీని దొంగ దెబ్బ తీసేందుకు కాంగ్రెస్,బిజెపి ఒప్పందం చేసుకున్నాయని ఆరోపించారు. రాష్ట్రంలో 17 పార్లమెంటు స్థానాలలో బలంగా ఉన్న ఏకైక పార్టీ టిఆర్ఎస్ పార్టీ అని ఆయన చెప్పారు.బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ ప్రజల కోసం పోరాడే పార్టీ అని చెప్పారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని కోరారు. ఉద్యమకారులను పట్టించుకునే వారెవరు బీఆర్ఎస్ సన్నాహక ప్రారంభ సమయంలో పలువురు ఉద్యమకారులు బీఆర్ఎస్ పార్టీలో తమను పట్టించుకోవడం లేదంటూ, సమావేశాలకు తమకు చెప్పడం లేదంటూ పలువురు



యువజన నాయకులు ఘర్షణకు దిగారు. అంతేకాకుండా ప్రోటోకాల్ పాటించడం లేదని ఆరోపించడంతో స్థానిక ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి జోక్యం చేసుకొని వివాదాన్ని సద్దుమణిగింప చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి,ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి,జడ్పీ చైర్మన్ బండా నరేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు రమావత్ రవీంద్ర కుమార్, కంచర్ల భూపాల్ రెడ్డి,బూడిద బిక్షమయ్య గౌడ్, మాజీ ట్రైకర్ చైర్మన్ ఇస్లావత్ రామచంద్రనాయక్,మాజీ ఆప్కాబ్ చైర్మన్ ఎడవల్లి విజయేందర్ రెడ్డి పలువురు జిల్లా టిఆర్ఎస్ నాయకులు,మండల పార్టీ అధ్యక్షులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.